
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 307 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 23 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 307 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 23 September 2024 PAGES : 8 PRICE : 5/-

## పాక్‌తో చర్చల ప్రసక్తి లేదు



- నేషనల్ కాంగ్రెస్ కాంగ్రెస్ సహా వివిధ విపక్షాలు డిమాండ్ చేస్తున్నట్టుగా 370 అధికరణ రద్దును తిరిగి పునరుద్ధరించేది లేదు
- 370 అధికరణను ఎవరూ వెనక్కి తేలేరు
- ఇప్పుడు బంకర్లు అవసరం లేదు
- బుల్లెట్లు కాల్చడానికి ఎవరికీ దమ్ము సరిపోదు"
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

## దేశంలో మహిళలపై నేరాలు పెరుగుతున్నాయి



- బీఎస్పీ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం మాయావతి
- పెరుగుతున్న నేరాల సంఘటనలపై ప్రత్యారోపణలతో సంకుచిత రాజకీయాలకు పాల్పడదం చాలా బాధాకరం
- మహిళల భద్రత, గౌరవానికి సంబంధించి ప్రభుత్వాల ఉద్దేశాలు, విధానాల్లో తీవ్ర లోపం ఉన్నదా?
- మహిళలపై నేరాల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం, పోలీసుల ప్రమేయం పరిస్థితిని మరింత తీవ్రంగా మారుస్తున్నది



### దాదాపు 7 కోట్లకు చేరిన అటల్ పెన్షన్ యోజన సబ్‌స్క్రైబర్ల సంఖ్య

- ఈ పథకం ప్రారంభమైన నాటి నుంచి 6.9 కోట్ల మంది అటల్ పెన్షన్ యోజన పథకం లబ్ధిదారులుగా మారారు.
- తక్కువ ఖర్చుతో పింఛను సదుపాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది
- ఈ పథకం లబ్ధిదారులకు 60 ఏళ్లు దాటాక నెలకు రూ.1000 నుంచి రూ.5 వేల వరకూ పెన్షన్ అందుతుంది.
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్

# పార్టీకి కార్యకర్తలే బలం

- వారి త్యాగాలను మర్చిపోలేం
- త్వరలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ....
- మూడు పార్టీల్లో కష్టపడిన వారికి ప్రాధాన్యం: చంద్రబాబు
- మంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామస్థాయి నేతలతో టెలికాన్ఫరెన్స్
- కార్యకర్తలకు ఇచ్చే ప్రమాద బీమా రూ.5 లక్షలకు పెంపు
- 100 రోజుల్లో ఏం చేశామో ప్రజలకు వివరించాలన్న చంద్రబాబు
- తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం
- యువతకు వివిధ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం



**అమరావతి**

మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్‌లు, గ్రామస్థాయి పార్టీ నేతలతో ఏపీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదివారం మంగళగిరిలోని పార్టీ కార్యలయంలో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. త్వరలోనే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పారు. నామినేటెడ్ పోస్టుల భర్తీకి కసరత్తు చేస్తున్నామని, కూటమిలోని మూడు పార్టీల్లో కష్టపడ్డ నేతలకు ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని, వారి త్యాగాలు చిరస్మరణీయం అని కొనియాడారు. కార్యకర్తలకు ఇచ్చే ప్రమాద బీమాను రూ.2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచామని వెల్లడించారు. పార్టీ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంపవర్‌మెంట్ విభాగం ద్వారా యువతకు వివిధ కంపెనీలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణను ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు అంటున్నారని - మిగతా3లో



## నిజాన్ని నిగ్గు తేల్చండి

- ప్రధాని మోదీకి జగన్ లేఖ
- ముఖ్యమంత్రి వ్యాఖ్యల వల్ల స్వామివారి కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి
- సీఎం పదవి ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యవహరించారు
- టీటీడీ సాంప్రదాయాలపై అనుమానాలు పెంచేవిధంగా మాట్లాడారు
- 100 రోజుల అసమర్థ పాలన నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారు

**అమరావతి**

తిరుమల శ్రీవారి లడ్డూ వివాదంపై వైసీపీ అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లేఖ ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. వాస్తవాలు నిగ్గుతేల్చాలని లేఖలో కోరారు. తన రాజకీయాల కోసం చంద్రబాబు టీటీడీ ప్రతిష్టను దిగజార్చారని ఆరోపించారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యల వల్ల స్వామివారి కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని, సీఎం పదవి ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యవహరించారని ఫిర్యాదు చేశారు. టీటీడీ సాంప్రదాయాలపై అనుమానాలు పెంచేవిధంగా - మిగతా3లో



## వైసీపీ నాయకులపై ప్రజలు విశ్వాసం కోల్పోయారు

- తిరుమల లడ్డూను కల్తీ చేయడంతో వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టారు
- 100 రోజుల్లో ఏం చేశారని వైసీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు
- మరీ ఐదేళ్లలో మాజీ సీఎం జగన్ ఏం చేశారు
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నుంచి రైతులను కాపాడాం
- పింఛన్ రూ.1000 పెంచడానికి జగన్‌కి ఐదేళ్లు పట్టింది
- ఒక్క సంతకంతో రూ. 3 వేలు పింఛన్‌ను చంద్రబాబు రూ. 4 వేలు చేశారు

**ప్రకాశం**

పవిత్రంగా భావించే తిరుపతి ప్రసాదాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం కల్తీ చేయడంతో.. కల్తీ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శలు చేశారు. 100 రోజుల్లో ఏం చేశారని వైసీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారని.. మరీ ఐదేళ్లలో మాజీ సీఎం జగన్ ఏం చేశారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రశ్నించారు. జగన్ రాక్షస - మిగతా3లో

# పూజా విధానాలనే మార్చేశారు



- వైసీపీ పాలనలో 300 ఆలయాలను అపవిత్రం చేశారు
- ఏ మతమైనా కావచ్చు. ఏ ప్రార్థనా మందిరం కావచ్చు
- మనోభావాలు దెబ్బతినకూడదు.
- స్వామి వారి ప్రసాదంలో కల్తీ జరుగుతుంటే హిందూ అధికారులు, బోర్డు సభ్యులు ఎందుకు మాట్లాడలేదు
- టీటీడీ ఉద్యోగులు సైలెంట్‌గా ఉండి మహా అపరాధం చేశారు, అందుకే తాను దీక్ష తీసుకున్నా
- ప్రభుత్వాలను నిందించడానికో రాజకీయ లబ్ది కోసం కాదు
- దోషులకు తప్పకుండా శిక్ష పడాలి, టీటీడీ బోర్డు బాధ్యత తీసుకోవాలి
- ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్

**గుంటూరు**

వైసీపీ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో ఉపయోగించిన నెయ్యి కల్తీ జరిగినట్టు నిర్ధారణ అయిన నేపథ్యంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'ప్రాయశ్చిత్త దీక్ష' చేపట్టారు. గుంటూరు జిల్లాలోని నంబూరులో ఉన్న శ్రీ దశావతార వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి దీక్ష తీసుకున్నారు. తిరుపతి లడ్డూ ప్రసాదం అపవిత్రమైన నేపథ్యంలో క్షమించమని వెంకటేశ్వర స్వామిని కోరుతూ ఆయన దీక్ష మాలధారణ తీసుకున్నారు. స్వామి వారి ప్రసాదంలో కల్తీ జరుగుతుంటే హిందూ అధికారులు, బోర్డు సభ్యులు ఎందుకు మాట్లాడలేదని పవన్ ప్రశ్నించారు. టీటీడీ ఉద్యోగులు సైలెంట్‌గా ఉండి మహా అపరాధం చేశారని, అందుకే తాను దీక్ష తీసుకున్నానని పవన్ చెప్పారు. ప్రభుత్వాలను నిందించడానికో రాజకీయ లబ్ది కోసం కాదని ఆయన క్లారిటీ ఇచ్చారు. దోషులకు తప్పకుండా శిక్ష పడాలని, టీటీడీ బోర్డు బాధ్యత - మిగతా3లో



## జనసేనలో చేరికకు ముహూర్తం ఖరారు

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు తనపై మొదటి నుంచి మంచి అభిప్రాయం ఉంది
- 26వ తేదీన చేరనున్నట్లు మాజీ మంత్రి బాలినేని ప్రకటన
- జనసేన పార్టీ అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తా
- ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా తాను పని చేస్తా
- వైసీపీలో ఉన్న ఇబ్బందుల వల్లే తాను పార్టీ మారాల్సి వచ్చింది

# పూజా విధానాలనే మార్చేశారు

-మొదటిపేజీ తరువాయి

తీసుకోవాలని పవన్ అన్నారు. చర్చికి, మసీదులో జరిగితే జగన్ ఊరుకుంటారా అని ఆయన ప్రశ్నించారు. హిందూ ధర్మానికి జరిగితే ఎందుకు వెనుకేసుకొస్తున్నారని నిలదీశారు. కేబినెట్, అసెంబ్లీలో దీనిపై చర్చ జరగాలని, సీబీఐ విచారణకు ఇవ్వాలో లేదో సీఎం నిర్ణయం తీసుకోవాలని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రజలంతా ఆయన వెనుకే ఉంటారని అభిప్రాయపడ్డారు. నెయ్యి తక్కువ ధరకు ఇస్తారని చెప్పిన మధ్యవర్తి ఎవరో తేలాలని పవన్ అన్నారు.

**వైసీపీ తప్పులకు పుల్‌స్టాప్ పెట్టాల్సిన సమయం వచ్చింది**

"స్వామి వారి పూజా విధానాలను మార్చేశారు. శ్రీవాణి ట్రస్ట్ పేరుతో టిక్కెట్లు అమ్ముకున్నారు. వైసీపీ పాలనలో 300 ఆలయాలను అపవిత్రం చేశారు. ఏ మతమైనా కావచ్చు. ఏ ప్రార్థనా మందిరం కావచ్చు. మనోభావాలు దెబ్బతినకూడదు. ప్రసాదాలు కల్తీ జరుగుతోంది, నాణ్యత లేదని ముందు నుంచి చెబుతున్నాం. టీటీడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరుతున్నాం. ఈ స్థాయిలో కల్తీ జరుగుతోందని అనుకోలేదు. దారుణం ఏంటంటే అయోధ్యకి లక్ష లడ్డూలు పంపించారు. రాజకీయ లబ్ధి కోసం చేస్తున్నామని వైసీపీ అంటుంది. రామతీర్థం దేవుడి విగ్రహం ధ్వంసం చేసినప్పుడే రోడ్డు మీదకు వచ్చేవాడిని. ఆరోజు రాజకీయం చేయలేదు" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి ఉన్న బోర్డు ఏం చేసింది?**

"దాడులు జరుగుతున్నప్పుడు చూస్తు కూర్చుకోడం కూడా తప్పే. ధర్మాన్ని పాడు చేసే హక్కు ఎవరికి లేదు. పగ ప్రతీకారం తీర్చుకునే ప్రభుత్వం కాదు మాది. వైసీపీకి తప్పులు చేయడం అలవాటు అయింది. దీనికి పుల్‌స్టాప్ పెట్టాలి. వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి ఉన్న బోర్డు ఏం చేసింది. తప్పులు చేసిన వారిని వెనుకేసుకురావద్దు. చర్చి, మసీదులో జరిగితే ప్రపంచం అంతా గొడవ చేస్తారు. హిందువులకు మనోభావాలు ఉండవా. ఇతర మతాలకు అన్వయిస్తారా. సనాతన ధర్మం ఒకరు ప్రారంభించింది కాదు. అన్ని విశ్వాసాలను దగ్గరకు తీసుకున్న నేల ఇది" అని పవన్ వ్యాఖ్యానించారు. ఏ మతమైనా భక్తుల మనోభావాలు దెబ్బతినకూడదని చెప్పారు. ఏ మతంలో ఇలాంటి ఘటనలు



జరిగినా తాము పోరాడతామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఆలయాలను అపవిత్రం చేశారని, రథాలను తగలబెట్టారని ఆరోపించారు. రాముడి విగ్రహం తల తొలగిస్తే నాడు పోరాడిన విషయాన్ని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రసాదాల కల్తీ, నాణ్యత లేమి గురించి గతంలోనే చెప్పామన్నారు.

**పూజా విధానాలనే మార్చేశారు..**

వైసీపీ పాలనలో తిరుమల శ్రీవారి పూజా విధానాలనే మార్చేశారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మండిపడ్డారు. 2019 నుంచి తిరుమలలో నాటి ప్రభుత్వం చాలా మార్పులు చేసిందన్నారు. శ్రీవాణి ట్రస్టు పేరుతో రూ.10 వేలు వసూలు చేసి బిల్లు మాత్రం రూ.500కే ఇచ్చారని ఆరోపించారు. శ్రీవారి మహాప్రసాదంగా భావించే లడ్డూను కూడా కల్తీ చేయడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు. దోషులకు శిక్ష పడాల్సిందేనని స్పష్టం చేశారు. ఇంత అపవిత్రం చేసినా మాట్లాడకుండా ఉండాలా అని ప్రశ్నించారు. వేదన కలిగినప్పుడు పోరాడతామని, ఏ మతంపై దాడి జరిగినా ఇలాగే స్పందిస్తామని ఆయన తేల్చిచెప్పారు. ఈ విషయంపై క్యాబినెట్ భేటీ, అసెంబ్లీలో దీనిపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇంత ఘోరం జరుగుతుంటే సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి ఏం చేశారని నిలదీశారు. తప్పులు చేసినవారిని జగన్ ఎలా సమర్థిస్తారని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు.

# పార్టీకి కార్యకర్తలే బలం

-మొదటిపేజీ తరువాయి

వివరించారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పథకం అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి ఇంటికెళ్లి ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలని సూచించారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగించి ప్రజల మనోభావాలు దెబ్బతీసిందని... దోషులను వదిలిపెట్టమని హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వ తప్పులు సరిదిద్దుతూ....వ్యవస్థలను చక్కదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు.

**చంద్రబాబు వ్యాఖ్యల హైలైట్స్...**

చరిత్రలో కనీవినీ ఎరుగని విజయాన్ని ప్రజలు మనకు ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మన పాలన ఉండాలి. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి వ్యవస్థలను సర్వనాశనం చేసింది. నాడు వారు చేసిన పాపాలే నేడు ప్రజలకు శాపాలుగా మారాయి. జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలన వల్ల జరిగిన నష్టాన్ని ప్రజా



క్షేత్రంలో వివరించాలి. కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో మనం చేసిన పనులు ప్రజలకు తెలపాలి. గత పాలకులు పాపాలను ప్రజలకు తెలియజేయాలి. సంక్షేమం,అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళు న్నాం. 2029 నాటికి టీడీపీని తిరుగులేని శక్తిగా మారుస్తా. ప్రజల సెంటిమెంట్ తోనూ ఆడుకునే స్థాయికి గత పాలకులు దిగజారారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి లడ్డూలో జంతువుల కొవ్వు వినియోగించారు. దోషులను వదలబోము. నేరం చేయడం, తప్పించుకోడానికి ఎదురుదాడి చేయడం అలవాటుగా మారింది. ఇలానే వదిలేస్తే అబద్ధాలను పదేపదే చెప్పి ప్రజలను మోసం చేస్తారు. అధికారం చేపట్టగానే తిరుమల నుండే ప్రక్షాళన మొదలు పెట్టాం. తిరుమలలో గోవింద నామస్మరణ తప్ప ఏ ఇతర నినాదాలు వినిపించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. ప్రజలంతా ఇది మంచి ప్రభుత్వం అని భావిస్తున్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఖజానాలో డబ్బులు లేకపోయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుంటున్నాం. గత అసమర్థ పాలనతో ప్రభుత్వంలోని పలు విభాగాలు గాడితప్పాయి. వాటిని సరిదిద్దుతున్నాము. పెండింగ్ బిల్లులను విడుదల చేస్తూ ముందుకు పోతున్నాం. మనది ప్రజా ప్రభుత్వం... ఆర్భాటాలు లేవు. 100 రోజుల్లో ఏం చేశామో ప్రజలకు చెప్పండి. నేతలు ఇంటింటికీ వెళ్లాలి. గ్రామ, వార్డు సచివాలయాలతో పార్టీ ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకోవాలి. చారిత్రాత్మక విజయం అందించిన ప్రజలకు మనం సంక్షేమం, అభివృద్ధి అందించాలి.

# 1715 నుంచి తిరుమల లడ్డూ విక్రయం

**తిరుమల :** కలియుగ వైకుంఠనాథుడు శ్రీనివాసుడి దర్శనం తర్వాత భక్తులు ఎంతగానో ఇష్టపడేది శ్రీవారి లడ్డు ప్రసాదం. భక్తులు తప్పక తమ వారి కోసం తీసుకు వెళ్ళేది లడ్డూలు. ఆ శ్రీవారికి ఎంతటి విశిష్టత ఉందో తిరుమల లడ్డూకు కూడా అంతే ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఉంది. ఆలయ పోటులో ప్రత్యేకంగా తయారయ్యే ఈ లడ్డూలను స్వామి వారి ప్రసాదంగా పెట్టడం ప్రారంభించి సరిగ్గా 309 ఏళ్లు పూర్తి అయ్యింది. మొదట 1715 ఆగస్టు 2న లడ్డూను ప్రసాదంగా పెట్టడం ప్రారంభించారు.తిరుమల వెంకన్న కోరిన కోర్కెలు తీర్చే దేవదేవుడని, తమ కష్టాలను తొలగించే దివ్య పురుషుడని భక్తుల విశ్వాసం. అందుకే నిత్యం లక్షల సంఖ్యలో భక్తులు తిరుమలకు వస్తుంటారు. ఇక్కడికి వచ్చిన భక్తులు స్వామి వారి దర్శన అనంతరం, స్వామి వారి ప్రసాదమైన లడ్డూనూ తమతో పాటూ ఇంటికి తీసుకెళ్తారు. ఈ లడ్డూను తమ ఇంటిలో భక్తి శ్రద్దలతో పూజించి ఆత్మీయులకు పంచి పెడుతుంటారు. ఇంతకి శ్రీవారి లడ్డూ ప్రసాదం ఎప్పుడూ తయారు అయ్యింది. శ్రీవారి లడ్డూ ప్రసాదం మొదలు పెట్టి ఎన్నేళ్ళు అయ్యింది. తిరుమల శ్రీవారికి సమర్పించే నైవేద్యాలకి పెద్ద చరిత్రే ఉంది. సుప్రభాత సమయంలో స్వామి వారికి వెన్నతో మొదలు పెట్టి, లడ్డూ, వడ, పొంగలి,



దద్దోజనం, పులిహోరా, వడపప్పు, ఇలా రకరకాల నైవేద్యాలను నివేదిస్తారు.తిరుమల అనగానే మనకు లడ్డూ మాత్రమే గుర్తుకు వస్తుంది. టీటీడీలో రకరకాలైన ప్రసాదాలు అందుబాటులో ఉన్నప్పటికి, భక్తులకు లడ్డూ ప్రసాదం అంటేనే ఎంతో ప్రీతిపాత్రంగా ఉంటుంది. ప్రసాదాలలో శ్రీవారి లడ్డూ అగ్రస్థానంలో నిలిచింది. ప్రసాదంగా లడ్డూను ఇవ్వడం 1715 ఆగస్టు 2 వ తేదీన ప్రారంభించారు. అయితే ఇప్పటి వరకూ ఎవరూ ఇందుకు సంబంధించిన కచ్చితమైన తేదీని మాత్రం చెప్పలేక పోతున్నారు. 2010 వరకూ దాదాపు రోజుకు లక్షల లడ్డూలను టీటీడీ తయారు చేసేది.. భక్తుల అధిక రద్దీ కారణంగా ప్రతి నిత్యం దాదాపు మూడు లక్షల ఇరవై వేల లడ్డూలను టీటీడీ తయారు చేస్తోంది. ఇక లడ్డూకు పేటెంట్, ట్రేడ్ మార్క్ కూడా ఉండడం విశేషంగా చెప్పుకోవచ్చు. 2014లో లడ్డూకు భౌగోళిక గుర్తింపు గుర్తింపు లభించింది.శ్రీవారి భక్తులు ఎంతో ప్రీతి పాత్రంగా భావించే లడ్డూ ప్రసాదం దాదాపు 309 ఏళ్ల కిందట మొదలైందని తెలుస్తోంది. 1715 ఆగస్టు 2న శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారు చేసినట్లు చెబుతుంటే.. క్రీ.శ.1803లో బూందీగా పరిచయమైన అటు తరువాత 1940 నాటికి లడ్డూ ప్రసాదంగా స్థిర పడినట్లు కొందరు పండితులు భావిస్తారు. మొదట్లో లడ్డూ ప్రసాదాన్ని ఎనిమిది నాణేలకే ఇచ్చేవారని, అటు తరువాత 2, 5, 10, 15, 25 నుంచి ప్రస్తుతం 50 రూపాయలకు టిటిడి విక్రయిస్తోంది. 1940 వ సంవత్సరాన్ని ప్రామాణికంగా తీసుకుంటే మాత్రం లడ్డూ వయస్సు 83 సంవత్సరాలు అవుతుందని కొందరు చెబుతారు. లడ్డూకు పేటెంట్, ట్రేడ్ మార్క్ కూడా ఉండడం విశేషంగా చెప్పుకోవచ్చు. పల్లవుల కాలం నుంచే ప్రసాదాలు చరిత్రక ఆనవాళ్లు కనిపిస్తున్నాయి.. విజయనగర సామ్రాజ్యంలోని రెండవ దేవరాయలు కాలం నుంచి ప్రసాదాల సంఖ్య మరింత ఎక్కువ పెంచినట్టు ఆధారాలున్నాయి.

# విడుదల రజనీ అరెస్ట్ తప్పదా

**గుంటూరు :** వైసీపీ నేతలకు కష్టాలు వెంటాడుతున్నాయా? ఈ జాబితా మరింత పెరిగే అవకాశముందా? తాజాగా మాజీ మంత్రి విడుదల రజనీ కూడా అందులో చేరిపోయారా? రేపో మాపో రజనీ అరెస్ట్ తప్పదా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.గడిచిన ఐదేళ్ల కాలం వైసీపీ స్వర్ణయుగం. ముఖ్యంగా నేతలకు కూడా. ఎందుకంటే బెదిరింపులు, దందాలకు పాల్పడినట్టు తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తున్నా యి. ఏపీలో ప్రభుత్వం మారడంతో బాధితులు ఒకొక్కరుగా బయటకు వస్తున్నారు. ఇప్పుడు మాజీ మంత్రి విడుదల రజనీ వంతైంది. ఆమె పేరిట బంధువులు వసూళ్ల దందాపై విచారణకు ఆదేశించారు హోంమంత్రి అనిత.పల్నాడు జిల్లా పేరు చెప్పగానే ముందుగా గుర్తు కొచ్చేది స్టోన్ క్రషర్ బిజినెస్. అక్కడ ఆ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతోంది. దీన్ని గమనించిన కొందరు వైసీపీ నేతలు దందాకు దిగారు. వ్యాపారుల నుంచి డబ్బులు వసూళ్లకు ప్లాన్ చేశారు. మాజీ మంత్రి చిలకలూరిపేట నియోజకవర్గంలో ఆమె బంధువుల ఆగడాలకు అంతులేకుండా పోయింది. పీఏ ద్వారా నిధుల వసూళ్లకు తెరలేపారు.డబ్బులు ఇవ్వకుంటే వ్యాపారం జరగదంటూ బెదిరింపులకు దిగారు. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదని అర్థం చేసుకోలేకపోయారు. ఈ వ్యవహారంపై బాధితుల నుంచి ఫిర్యాదులు వెళ్లాయి. పరిస్థితి గమనించిన మంత్రి అనిత.. వసూళ్ల వ్యవహారంపై నిగ్గు తేల్చాలంటూ పల్నాడు ఎస్పీకి ఆదేశాలు జారీ చేశారు.చిలకలూరిపేట నియోజకవర్గం లోని జగనన్న



కాలనీల పేరిట గతంలో మాజీ మంత్రి అనుచరలు డబ్బులు వసూలు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విడుదల వర్గీయులు, రైతుల వద్ద తీసుకున్న డబ్బులు తిరిగి ఇచ్చేశారు.వివిధ వర్గాలకు చెందినవారి నుంచి డబ్బులు వసూలు చేసినట్టు మాజీ మంత్రి పీఏతోపాటు రజనీ మరిది గోపీనాథ్ పై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఇప్పటికే ఆమె పీఏ పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై మాజీ మంత్రి ఎక్కడా నోరు ఎత్తిన సందర్భం రాలేదు. విచారణ జరిగే సమయంలో వారంతా బయటకు వస్తారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది.

## నిజాన్ని నిగ్గు తేల్చండి..

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడారని, సున్నితమైన అంశాన్ని రాజకీయ అవసరాల కోసం వాడుకున్నారని పేర్కొన్నారు. టీటీడీ ప్రతిష్టను దిగజార్చిన చంద్రబాబుకు బుద్ధి చెప్పాలని లేఖలో డిమాండ్ చేశారు. ఇది ఎంతో సున్నితమైన అంశం అని, దీన్ని రాజకీయాల కోసం వాడుకుంటున్నారని జగన్ తన లేఖలో విమర్శించారు. చంద్రబాబు తన రాజకీయ అవసరాల కోసం ముఖ్యమంత్రి పదవికి అప్రదిష్ఠ తెచ్చేలా వ్యవహరిస్తున్నారని, టీటీడీ ప్రతిష్ఠను దిగజార్చిన చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని ప్రధాని మోదీని కోరారు.
ఏదైనా పొరపాటు జరిగిఉంటే విచారణ చేయించి వాస్తవాలను ప్రపంచానికి తెలియజేయాలని జగన్ రాసిన లేఖలో ప్రస్తావించారు. మరోవైపు తిరుమల లడ్డూ తయారీకి ఉపయోగించే నెయ్యిలో జంతువుల వ్యర్థాలు కలిశాయంటూ ల్యాబ్ రిపోర్టులో తేలడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. ప్రధానంగా గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన చోటుచేసుకుందనే విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలో తనకు అంటిన మరకను తుడుచుకునేందుకు జగన్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని, దీనిలో భాగంగానే ప్రధానికి లేఖ పేరుతో మరో డ్రామాకు తెరతీశారనే విమర్శలు వస్తున్నాయి.

**గతంలో స్పందించి ఉంటే..**

వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రివర్స్ టెండరింగ్ పేరుతో నాసిరకం నెయ్యి సరఫరా చేసే సంస్థకు టెండర్లు అప్పగించారు. లోపాయికారీగా కమీషన్లకు కక్కుర్తిపడి నాసిరకం నెయ్యి సరఫరా చేస్తున్నారని తెలిసినా గత వైసీపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో సీఎంగా ఉన్న జగన్ స్పందించి ఉంటే తిరుమల లడ్డూ విషయంలో అసలు వివాదమే వచ్చే అవకాశం ఉండేది కాదని కొందరు అభిప్రాయపడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే కోట్లాది మంది భక్తులు బాధపడాల్సిన పరిస్థితి వచ్చిందనే విమర్శలు ఉన్నాయి. స్పందించాల్సిన సమయంలో స్పందించకుండా.. ప్రస్తుతం ప్రధానికి లేఖ రాయడం ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు కొనసాగితే అసలు విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.

**వైసీపీ ప్రభుత్వంలోనే..**

తిరుమల లడ్డూ తయారీకోసం ఉపయోగించే నెయ్యి విషయంలో గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందనే ఆరోపణలు ఉన్నాయి. గతంలోనే లడ్డూ రుచి, నాణ్యత తగ్గిందని ఎంతోమంది భక్తులు ఫిర్యాదు చేసినా టీటీడీ లేదా ప్రభుత్వం సరిగ్గా స్పందించలేదు. నాణ్యత గతంతో పోలిస్తే మరింత పెరిగిందని ప్రభుత్వం కవర్ చేసుకునే ప్రయత్నం చేసింది. తాజాగా ల్యాబ్ రిపోర్టులు బయటపడటంతో గతంలో జరిగిన అక్రమాలు, మోసాలు బయటపడుతున్నాయి. లడ్డూ వివాదంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని భక్తులు కోరుతున్నారు. ఈ విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటాయనేది వేచి చూడాలి.

## జనసేనలో చేరికకు ముహూర్తం ఖరారు

**ఒంగోలు :** జనసేన పార్టీలో గురువారం అంటే.. 26వ తేదీన చేరనున్నట్లు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు తనపై మొదటి నుంచి మంచి అభిప్రాయం ఉందన్నారు. గతంలో రెండు మూడు మీటింగ్స్‌లో వైసీపీలో బాలినేని శ్రీనివాసరెడ్డి లాంటి మంచి వ్యక్తులు ఉన్నారంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారని ఈ సందర్భంగా బాలినేని గుర్తు చేశారు. ఆదివారం ఒంగోలులో బాలినేని శ్రీనివాసరెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జనసేన పార్టీ అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా తాను పని చేస్తానని స్పష్టం చేశారు. వైసీపీలో ఉన్న ఇబ్బందుల వల్లే తాను పార్టీ మారాల్సి వచ్చిందని విలేకర్లు అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలపై పక్షం రోజుల క్రితమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి లేఖ రాశానన్నారు. తనపై విచారణ జరిపితే అందుకు తనకు ఏ మాత్రం అభ్యంతరం లేదని తెలిపారు. టీడీపీ నేత, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చేసిన వ్యాఖ్యలపై బాలినేని ఈ సందర్భంగా స్పందించారు. అవి మంచి పద్ధతి కాదన్నారు. ప్రశ్నించే పార్టీ.. జనసేన అని పవన్ కల్యాణ్ చెప్పారని తెలిపారు. ఇప్పుడు ఏమైనా తప్పులు జరిగితే తాను సైతం ప్రశ్నిస్తానని ఆయన పేర్కొన్నారు. లోకల్‌గా ఉన్న వ్యక్తిని ఎమ్మెల్యేగా ప్రజలు ఎన్నుకున్నారని.. ఈ నేపథ్యంలో దామచర్ల జనార్దన్ ఆయన పని ఆయన చేసుకుంటారని చెప్పారు. టీడీపీ ఎమ్మెల్యే జనార్దన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని జనసేన పార్టీ నేతలకు తాను సూచించబోనని స్పష్టం చేశారు.
అయితే ఒంగోలులో ఫ్లెక్సీలు ఎవరు కట్టారో తనకు తెలియదన్నారు. టిడిపి ఎమ్మెల్యే జనార్దన్ ఫోటోలు ఉన్నాయని ఫ్లెక్సీలు తొలగించారని చెప్పారు. ఎమ్మెల్యే జనార్దన్ ఫోటో లేకుండా ఫ్లెక్సీలు పెట్టుకోవాలని తన వాళ్లకు చెబుతానని బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు కూటమికి పట్టం కట్టారు. దీంతో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఇక వైసీపీకి కేవలం 11 సీట్లకు పరిమితమైంది. ప్రతిపక్ష హోదా సైతం దక్కించుకోలేదు. అదీకాక పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యవహార శైలి వల్లే పార్టీ ఓటమికి కారణమని పార్టీలోని కీలక నేతలు భావిస్తున్నారు. ఆ క్రమంలో బాలినేని శ్రీనివాసరెడ్డి,సామినేని ఉదయభాను, కిలారు రోశయ్యలు పార్టీకి రాజీనామా చేశారు. దీంతో గురువారం జనసేనలో చేరుతున్నట్లు బాలినేని ప్రకటించారు. ఇక సామినేని, కిలారు రోశయ్య సైతం గురువారం జనసేన పార్టీలో చేరనున్నారనే ప్రచారం సాగుతుంది.

## వైసీపీ నాయకులపై ప్రజలు విశ్వాసం కోల్పోయారు

-మొదటిపేజీ తరువాయి

పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పించామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నుంచి రైతులను కాపాడామని స్పష్టం చేశారు. ఇవాళ(ఆదివారం) మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఏపీ సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ... పింఛన్ రూ. 1000 పెంచడానికి జగన్‌కి ఐదేళ్లు పట్టిందని చెప్పారు. ఒక్క సంతకంతో రూ. 3 వేలు పింఛన్‌ను చంద్రబాబు రూ. 4 వేలు చేశారని అన్నారు. 100 రోజుల్లోనే సీఎం చంద్రబాబు పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. వరదలో ప్రొక్లైన్‌పై 24 కిలోమీటర్లు చంద్రబాబులా తిరిగిన ముఖ్యమంత్రి దేశ చరిత్రలో ఎవరూ లేరని అన్నారు. ఓట్లు వేసే వరకు జనంలో జగన్ ఉన్నారని... ఓట్లు వేసిన తర్వాత ఆయన తాడేపల్లి ప్యాలస్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. అందుకే ప్రజలు ఆయన్ని శాశ్వతంగా ఇంటికి పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. జగన్, వైసీపీ నాయకులపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని చెప్పారు. ప్రతిపక్ష పార్టీ హోదా కూడా జగన్‌కి దక్కలేదని అన్నారు. అందుకే వైసీపీ నాయకులు కూడా జగన్‌ని వదిలిపెట్టి వెళ్తున్నారని అన్నారు. గత ఐదేళ్ల క్రితం ఎలాంటి వ్యక్తిని ఎన్నుకున్నామో ప్రజలు అర్థం చేసుకున్నారని తెలిపారు. వైసీపీ అవినీతిలో మునిగిపోయిన పార్టీ అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శలు చేశారు.

## సీతారాం ఏచూరి పోరాటం మాకు స్ఫూర్తి

**విజయవాడ:** దివంగత మాజీ రాజ్యసభసభ్యులు, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. విజయవాడలో ఇవాళ(ఆదివారం) సీతారాం ఏచూరి సంతాప సభ జరిపారు. ఈ సభలో పాల్గొని ఏచూరికి షర్మిల నివాళి అర్పించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ... ఏచూరి లౌకిక వాది, మానవతావాది, మేధావి. గొప్ప రచయిత. ఉత్తమ పార్లమెంటేరియన్ అని కొనియాడారు. 2004లో యూపీఏ ప్రభుత్వం ఏర్పాటుకు, ప్రభుత్వం నిలబడటానికి ఆయన ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. ఇప్పుడున్న ఇండియా బ్లాక్ ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు. ఏచూరి అంటే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఏచూరి అత్యంత సన్నిహితుడని వివరించారు. ఏచూరి ఈ దేశంలో ఒక లౌకికవాద పార్టీ అధికారంలో ఉండాలని కోరుకునేవారని గుర్తుచేశారు. మతతత్వ పార్టీ బీజేపీ మీద చేసిన పోరాటం మాకు స్ఫూర్తి అని తెలిపారు. వ్యాపారాల కోసం, మనుగడ కోసం, స్వార్థంతో, పార్టీలు మారుతున్న నేటి కాలంలో, మొదటి రోజునుంచి, చివరి వరకు, తాను కట్టుబడిన సిద్ధాంతాల కోసం, ప్రజల కోసం, వారి హక్కుల కోసం ఏచూరి పోరాడారని చెప్పారు. ఏచూరి రాజకీయ జీవితం, తరతరాలకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్యానించారు. పదవులు, పైసలు, పవర్ ముఖ్యం కానే కాదు అని సీతారాం ఏచూరి చాటి చెప్పారని కొనియాడారు. ఆయన విశిష్ట వ్యక్తిత్వానికి మరోసారి ఇదే మా నివాళి అని వైఎస్ షర్మిల తెలిపారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ఏ పార్టీలోకి వెళ్లినా... కేసుల నుంచి బాలినేని తప్పించుకోలేరు

**ప్రకాశం జిల్లాలో వైసీపీని బాలినేని సర్వనాశనం చేశాడు**
**పార్టీలు మారే పరిస్థితి వస్తే మేము రాజకీయాలు కూడా మానుకుంటాం**
**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**



**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, సెప్టెంబర్ 22)**

ఏ పార్టీలోకి వెళ్ళినా కేసుల నుంచి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన కొడుకు తప్పించుకోలేరని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిపై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లు పోరాటం చేశామని గుర్తు చేశారు. ఒంగోలులో టీడీపీ శ్రేణుల పై బాలినేని అక్రమ కేసులు పెట్టించారన్నారు. తన పైన కూడా 32 కేసులు పెట్టారని తెలిపారు. మా నాయకుడు చంద్రబాబుని కూడా బాలినేని దూషించారని ధ్వజమెత్తారు. అధికారం పోయి 100 రోజులు గడవకముందే బాలినేని పార్టీ మారుతున్నారు, ప్రకాశం జిల్లాలో వైసీపీని బాలినేని సర్వనాశనం చేశాడని దుయ్యబట్టారు. జనసేనలో చేరకముందే బెదిరింపులకు పాల్పడుతున్నాడన్నారు. గత ఐదేళ్లలో బాలినేని చేసిన అక్రమాలను బయటకు తీస్తామన్నారు. బాలినేని చేసిన అక్రమాలు ఆధారాలతో సహా బయటపడ్డ రోజున పవన్ కళ్యాణ్ కూడా కాపాడలేరని జోస్యం చెప్పారు. ఎన్నికల్లో కష్టపడి పని చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ

(తరువాయి 4లో...)

# కూటమి ప్రభుత్వపాలన మెచ్చి... పెరుగుతున్న వలసలు

**పసుపు కండువాలు కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించిన**
**రాష్ట్ర మంత్రి డాక్టర్ నారాయణ**
**వేమిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న**
**బుచ్చి ఛైర్‌పర్సన్‌తో సహా 7 మంది కౌన్సిలర్లు**
**రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం**
**స్పష్టం చేసిన మంత్రి నారాయణ**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 22)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి 100 రోజుల సుపరిపాలనను చూసి ఆకర్షితులైన పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలోకి విరివిగా వస్తుండడం శుభపరిణామమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. నెల్లూరులోని వీపీఆర్ నివాసంలో బుచ్చి నగర పంచాయితీకి చెందిన ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజతో సహా ఏడుగురు వైసిపి కౌన్సిలర్లు వేమిరెడ్డి దంపతుల సమక్షంలో టిడిపిలో చేరారు. వైసిపి వీడి టిడిపిలోకి చేరిన కత్తి నాగరాజు, పఠాన్ నస్రీన్, రాచూరి సత్యం, ప్రసాద్, రహమత్, శ్రీదేవిలకు మంత్రి నారాయణ కండువాల కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల నిధులు దారి మళ్లించడంతో అభివృద్ధి జరగలేదన్నారు. గత ప్రభుత్వ చేతకానితనం కారణంగా స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు రాబట్టుకోలేక పోయిందని తెలిపారు. ప్రజాసేవ చేయాలన్న తపనతో రాజకీయాలలోనికి వచ్చి తమకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో స్థానిక ప్రజా ప్రతినిధులు టిడిపి లోనికి వస్తున్నారన్నారు. నిధుల లేమితో అభివృద్ధికి నోచుకోని బుచ్చి నగర పంచాయతీకి తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చాక 1 కోటి 42 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. కూటమిప్రభుత్వ పాలనలో బుచ్చిరెడ్డిపాలెం పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని కొత్తగా టిడిపి లోనికి చేరిన కౌన్సిలర్లు పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం పట్టణ అభివృద్ధే లక్ష్యంగా... వైసిపి వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లను అభినందించారు. అపార్థాలు అపోహలకు తావివ్వకుండా పాత కొత్త టిడిపి నాయకులు సమన్వయంతో కలిసి పని చేయాలని కోరారు. ఇన్నాళ్లు నిధుల లేమితో అభివృద్ధికి నోచుకోని బుచ్చి పట్టణం (తరువాయి 4లో...)

# ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఆగి ఉన్న కంటైనర్‌ను ఢీ కొట్టిన కారు**
**ముగ్గురు మృతి, పలువురికి గాయాలు**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 22)**



దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తూ ముగ్గురు మృతి చెంది, మరి కొంతమంది గాయపడిన సంఘటన ఆదివారం వేకువజామున ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని చిల్లకూరు వద్ద జరిగింది. మృతి చెందిన వారందరూ నెల్లూరు పట్టణంలోని వనంతోపుకు చెందినవారుగా స్థానికులు గుర్తించారు. వీరంతా ప్రముఖ దైవ క్షేత్రమైన అరుణాచలం వెళ్లి దర్శనం చేసుకొని తిరిగి నెల్లూరు పట్టణానికి చేరుకోబోతున్నగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని చిల్లకూరు వద్ద నేషనల్ హైవేపై ఆగి ఉన్న కంటైనర్ను ఢీకొట్టడం జరిగింది. అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందారు. మరి కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని ప్రథమ చికిత్స నిమిత్తం గూడూర్ ఆస్పత్రికి తరలించి, మెరుగైన చికిత్స కోసం నెల్లూరు తరలించారు. మృతులంతా బాబు కుటుంబానికి చెందిన భార్య లక్ష్మి, కుమారుడు కిషోర్, కుమార్తె మాధవి కాగా ఆ



కారంలో ప్రయాణిస్తున్న మరో ప్రయాణికులు కళ్యాణి, సోదరుడు జస్వంత్ గాయపడినట్లు తెలుస్తుంది. ఘటన జరగడంతోటే హుటాహుటిన చిల్లకూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 ద్వారా గూడూరు ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం నెల్లూరు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# నా మీద విచారణ చేయండి సిఎం కు లేఖ రాశా

**దామచర్ల జనార్ధన్ అనవసరమైన వ్యాఖ్యలు చేయడం సరికాదు**
**ఆయన వ్యాఖ్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తా**
**26న పవన్ కళ్యాణ్ సమక్షంలో విజయవాడలో జనసేనలో చేరుతున్నా**
**పవన్‌కళ్యాణ్ మాటలను శిరసావహిస్తా**
**మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వెల్లడి**



**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, సెప్టెంబర్ 22)**

నా మీద గత కొంత కాలంగా టీడీపీ నేతలు అనేక విమర్శలు చేస్తూనే ఉన్నారు. అందువలనే నా మీద విచారణ చేయాలని సిఎంకు లేఖ రాశానని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాన్‌తో భేటి అనంతరం ఆయన తొలి సారిగా ఒంగోలు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తన నివాసంలో తన అనుచరులతో సమావేశానికి ముందుగా మీడియాతో మాట్లాడారు. నామీద...నా కొడుకుమీద విచారణ చేయించండని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి 15 రోజుల కిందట లేఖ రాశాను. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులైంది. విచారణ జరిపించవచ్చు కదా...! ఆ పని చేయకుండా నామీద పదే పదే అనవసరమైన విమర్శలు చేయడం దామచర్ల జనార్ధన్‌కు మంచి పద్ధతి కాదని వ్యాఖ్యానించారు. బాలినేని ఏపార్టీలోకి వెళ్లినా వదిలే ప్రసక్తే లేదని, ఆయన అవినీతి బయటపడిన రోజు ఆయన్ను ఎవరూ కాపడలేరని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. తానేమైనా తప్పుచేస్తే విచారణ జరిపించండని సాక్షాత్తు ముఖ్యమంత్రికే తాను లేఖ రాశానని, విచారణ జరిపించమని అడిగిన విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, ఇప్పుడు జనార్ధన్ ఇలాంటి విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. బాలినేని అవినీతి బయటపడితే పవన్ కళ్యాణ్ కాపాడుతాడా...! అని జనార్ధన్ అన్న మాటలను తప్పుపట్టారు. జనార్ధన్ నీకు అంత పనికి రాదు... అని హితవు పలికారు. జనార్ధన్ తనమీద చేసిన వ్యాఖ్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళతానని చెప్పారు. (తరువాయి 4లో...)

# దామచర్ల ఆంజనేయులు జీవితం ఆదర్శ ప్రాయం





**దీపావళి నుంచి ఉచితంగా మహిళలకు**
**గ్యాస్ సిలిండర్లు**
**ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నేతలు తీరు**
**మార్చుకోలేదు**
**అసత్యాలు ప్రచారం చేస్తున్నారు**
**రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల**
**వీరాంజనేయస్వామి**



4



# దామచర్ల ఆంజనేయులు జీవితం ఆదర్శ ప్రాయం





(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, సెప్టెంబర్ 22)

రాష్ట్ర అభివృద్ధ్యే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, వైసీపీని ప్రజలు ఛీ కొట్టినా తీరు మార్చుకోకుండా పదేపదే ఆ పార్టీ నేతలు అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు వర్ధంతి సందర్భంగా ఆదివారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో మెగా జాబ్ మేళా, మెడికల్ క్యాంపునిర్వహించడంతో పాటు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మొదట మల్లవరప్పాడులో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయలు విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం తూర్పునాయుడుపాలెంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి , ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ దామచర్ల ఆంజనేయులు సామాన్య రైతు కుటుంబంలో పుట్టి స్వయంకృషితో సర్పంచ్ స్థాయి నుంచి మంత్రి స్థాయికి ఎదిగి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఈ ప్రాంత ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. ఆయన నీతి, నిజాయితీ నైతిక విలువలతో రాజకీయాలు చేశారని, ఏ పదవి చేపట్టినా ఆ పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ఇచ్చిన హామీ మేరకు పింఛన్ రూ. 4 వేలకు పెంచాం, 16 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. దీపావళి నుంచి మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. సూపర్ సిక్స్ హామీలు కూడా త్వరలోనే అమలు చేస్తాం. కొండపి నియోజకవర్గం తూర్పు నాయుడుపాలెంలో ఈ వంద రోజుల్లోనే సీసీ రోడ్ల నిర్మాణం, సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టాం. పేద ప్రజలపై భారం లేకుండా సోలార్ విద్యుత్ అందిస్తామన్నారు. తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని సైతం వైసీపీ నేతలు కల్తీ చేశారని, తప్పులు చేసి బు కాయించటం వైసీపీ నేతలకే చెల్లిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీలు మాగుంట శ్రీనివాసరెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, దామచర్ల జనార్ధన్, ఏలూరి సాంబశివరావు, ఇంటూరి నాగేశ్వరరావు, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, దర్శి, యర్రగొండపాలెం టిడిపి ఇన్‌ఛార్జిలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్ బాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్యేలు దివి శివరాం, నారపుశెట్టి పాపారావు, పోతుల రామారావు, కొండపి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.















## నా మీద విచారణ చేయండి సిఎం కు లేఖ రాశా

మంత్రి నారాయణ సహకారంతో రానున్న ఐదేళ్లలో ప్రగతి పథంలో దూసుకెళ్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాహిత కార్యక్రమాలతో జనరంజక పాలన చేస్తున్న చంద్రబాబు గారికి అండగా నిలవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి టిడిపి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతూ బుచ్చి పట్టణ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నాయకత్వంలో టిడిపి క్రమశిక్షణ గల కార్యకర్తలుగా పని చేస్తామన్నారు. పార్టీలోని సీనియర్ల సలహాలు సూచనలు తీసుకుంటూ బుచ్చి పట్టణ అభివృద్ధి కోసం పాటు పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌తో పాటు బుచ్చిరెడ్డి పాళెం పట్టణానికి చెందిన పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఏ పార్టీలోకి వెళ్లినా... కేసుల నుంచి బాలినేని తప్పించుకోలేరు

శ్రేణులకి అండగా ఉంటామన్నారు. పార్టీలు మారే పరిస్థితి వస్తే తాము రాజకీయాలు కూడా మానుకుంటామని దామచర్ల స్పష్టం చేశారు.



# నా మీద విచారణ చేయండి

## సిఎం కు లేఖ రాశా



పవన్ కళ్యాణ్ ప్రశ్నించే పార్టీ అని జనసేనను స్థాపించారని, ఆ పార్టీలో చేరిన తరువాత తాము కూడా ఎక్కడ ఎలాంటి తప్పు జరిగినా తప్పకుండా ప్రశ్నిస్తామని చెప్పారు. జనసేన పార్టీ ఎమ్మెల్యే ఎవరైనా టిడిపిలో చేరితే తన మీద చేసినట్లే వారి మీద కూడా టిడిపి నాయకులు ఆరోపణలు చేస్తారా...? అని ఆయన ప్రశ్నించారు. తాను ఇటీవల మాట్లాడిన సందర్భంలో కూడా ప్రజలు ఎన్నుకున్న నేతగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆయన కార్యక్రమాలు ఆయన చేసుకుంటాడు, జనసేన వాళ్లకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి అని చెప్పానని వివరించారు. ఒంగోలులో తన ఫోటోతో, జనార్ధన్ ఫోటోతో ఫ్లెక్సీలు ఎవరు ఏర్పాటు చేశారో తనకు తెలియదన్నారు. తన గురించి ఏర్పాటు చేసే ఫ్లెక్సీలలో జనార్ధన్ బొమ్మ వేయవద్దు అంటే..అదే విషయాన్ని తాను తన అభిమానులకు కూడా చెబుతానని పేర్కొన్నారు. ఈ నెల 26న పవన్ కళ్యాణ్ సమక్షంలో విజయవాడలో జనసేన పార్టీలో చేరుతున్నానని బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదే రోజు తనతో పాటు జిల్లాలోని పలు నియోజకవర్గాలకు చెందిన వారు కూడా వైసిపిని వీడి జనసేన పార్టీలో చేరుతారని తెలిపారు. జనసేన పార్టీలో చేరిన తరువాత ఆ పార్టీలో అందరిని కలుపుకొనిపోయి జనసేన పార్టీ బలోపేతానికి కృషి

## చాయ్ జోయ్ హొటల్ ప్రారంభించిన ఎస్ఐ నరసింహారావు



(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 22)

కంభం పట్టణంలోని స్థానిక వై జంక్షన్‌లో నూతనంగా ప్రారంభించిన చాయ్ జోయ్ హొటల్ ప్రారంభోత్సవానికి కంభం ఎస్సై నరసింహారావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడు దేవుడి దయతో ఈ హొటల్ అభివృద్ధి చెందాలని మనసారా కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో కంభం టిడిపి నాయకులు కేతం శ్రీనివాసులు, పలువురు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకున్న సీఎంకు అభినందనలు తెలిపిన ద్రావిడ దేశం కృష్ణారావు

(షణ్ముఖ వెలుగు, విజయవాడ, సెప్టెంబర్ 22)



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని జై శ్రీకృష్ణ బీసీ సమితి వ్యవస్థాపకులు ద్రావిడ దేశం కృష్ణారావు మంగళగిరిలో కలిసి ఇటీవల విజయవాడలో సంభవించిన అకాల వర్షాలకు గురైన ప్రజానీకాన్ని సకాలంలో యుద్ధ ప్రాతిపదికన ఆదుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. విజయవాడ శివార్లలో ఉన్న సింగ్ నగర్ ,ప్రకాష్ నగర్ , నున్న తదితర ప్రాంతాలలో బుడమేరు వరదల వల్ల ముంపుకు గురై తీవ్ర ఇబ్బందులకు గురైన ప్రజానీకాన్ని పీకల్లోతు నీళ్లలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా జెసిబి , డోజర్లలో ప్రయాణం చేసి ప్రజలను నేరుగా కలిసిన ఏకైక ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని ఈ సందర్భంగా చంద్రబాబును ద్రావిడ దేశం కృష్ణారావు కొనియాడారు. సుమారు పదేళ్ల క్రితం విశాఖపట్నంలో హుద్ హుద్ తుఫానుకు గురైన ప్రాంతాలలో కూడా ఇదే విధంగా సకాలంలో ఆదుకొని ఆంధ్ర రాష్ట్ర ప్రజల మన్ననలే కాకుండా దేశంలోని అన్ని రాజకీయ నాయకుల ప్రశంసలు పొందిన ఏకైక ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని కృష్ణారావు అన్నారు. విజయవాడలో ధన, ప్రాణ నష్టం జరిగిన ప్రతి బాధితుడికి సకాలంలో నష్టపరిహారం చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కృష్ణారావు కోరారు.

## కాకాణిని అభినందించిన కొండ్రెడ్డి







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 22)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ని ఆదివారం నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్ లోని మాజీ మంత్రి కాకాని నివాసంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కాకాని గోవర్ధన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి దుశాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్లు పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, ఎంబేటి ఏసు నాయుడు, ఏపీ స్టేట్ ఎంఎస్ఎమ్ఈ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, వైసీపీ మైనారిటీ నాయకులు షేక్ మొయినుద్దీన్, తదితరులు ఉన్నారు.

# 25న ఒంగోలు కలెక్టరేట్ వద్ద "తాళిబజావ్" పేరుతో కాంగ్రెస్ పార్టీ నిరసన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 22)
రాష్ట్రంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షం 100 రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి "సూపర్ సిక్స్ పథకాలను "అమలు పరచకుండా కాలయాపన చేస్తున్నందుకు

**రాష్ట్ర ఎన్డీఏ కూటమి 100 రోజుల పాలనలో సంక్షేమం నిల్... అభివృద్ధి శూన్యం...**
**మాటలు కోటలు దాటుతున్నాయి... చేతలు గడప దాటడం లేదు**
**సూపర్ సిక్స్ పథకాలు అమలు ఎప్పుడు?**
**నిద్రావస్థలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిద్రలేపేందుకే తాళిబజావ్ కార్యక్రమం**
**డిసిసి అధ్యక్షులు షేక్ సైదా**

నిరసనగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కమిటీ నిర్ణయం మేరకు పిసిసి చీఫ్ వైయస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారం ఈనెల 25వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రమైన ఒంగోలులోని కలెక్టరేట్ ఎదుట " "తాళిబజావ్" పేరిట నిద్రవాస్థలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని మేలుకొలిపేందుకు నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తెలిపారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. 2024 శాసనసభ, పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థులుగా పోటీ చేసిన వారు ప్రధాన భాద్యత తీసుకొని తమ, తమ అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి ఎక్కువ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొనే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. అలాగే ఒంగోలు నగర అధ్యక్షులు, ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, కిసాన్ సెల్, ఐ ఎన్ టి యు సి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ డిపార్ట్మెంట్స్ సేవాదళ్. లీగల్ సెల్, ప్రొఫెషనల్ సెల్, పంచాయతీరాజ్, ఆర్టిఐ సెల్,జిల్లా నాయకులు తమ, తమ విభాగాల నుంచి ఎక్కువ మందిని సమీకరించి కార్యక్రమంలో భాగస్వామ్యం కావలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

**మధ్యాహ్నం అభ్యర్థులతో సమావేశం**

పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారం ఈ కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థులతో ప్రత్యేకంగా సమావేశం కావడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో పార్టీ పనితీరు మీద, నియోజకవర్గ ఇన్చార్జిల నియామకం మీద చర్చ జరుగుతుంది కావున తప్పనిసరిగా గత ఎన్నికల్లో పోటీ చేసిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తప్పనిసరిగా పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియజేయాలని సైదా కోరారు.

## డ్వాక్రా సంఘాలుకు చంద్రబాబు మానస పుత్రుడు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 22)
దేశంలో డ్వాక్రా సంఘాలకు ఆద్యుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆ సంఘాలు చంద్రబాబు నాయుడు మానస పుత్రిక అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం మాచర్ల మండల పరిధిలోని జమ్మలమడక గ్రామంలో ని 224 మంది డ్వాక్రా సభ్యులకు మంజూరైన రూ.3.47 కోట్ల విలువగల చెక్కును ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని వారిని రాజకీయంగా ఆర్థికంగా ఎదిగేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. మహిళల సాధికారత తెలుగుదేశం పార్టీ హయాంలోనే సాధ్యమైంది అన్నారు.

## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 22)
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ, బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం మాచర్ల మండల పరిధిలోని జమ్మలమడక గ్రామంలో నిర్వహించిన పోషక మాస్ ఉత్సవాలలో భాగంగా సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషక ఆహార విలువలు గల పదార్థాల గురించి వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సరుకులలో నాణ్యత లోపం లేకుండా చూడాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులకు సేవలు అందించాలన్నారు.

## బాధితులకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 22)
మాచర్ల పట్టణంలోని జయంతి నగర్‌లోని ఎందేటి అంకమ్మ గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తగలబడటంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులు, బియ్యం 5000 నగదు అందజేశారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ తరపు సహకారం అందించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమం పట్టణ అధ్యక్షుడు కొమ్మెర దుర్గారావు, జూలకంటి అక్కిరెడ్డి, వజ్రం నాయక్, ఖమ్మం పార్టీ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వై పాలెం సిఐని కలిసిన కూటమి నాయకులు



(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, సెప్టెంబర్ 22)
యర్రగొండపాలెం నూతన సిఐ సిహెచ్ ప్రభాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పూలమాలవేసి శుభాకాంక్షలు తెలియజేసిన దోర్నాల కూటమి నాయకులు టిఎన్ టీయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, మండల టిడిపి పార్టీ కన్వీనర్ యేర్వ మల్లికార్జున్‌రెడ్డి, మండల జనసేన పార్టీ కన్వీనర్ కేతి వెంకట మోహన మురళి, రామిశెట్టి కృష్ణ, జమ్మి దోర్నాల పుల్లయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## 10వ డివిజన్‌లో ఇది మంచి ప్రభుత్వం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 22)
ఒంగోలు నగరంలోని 10 వ డివిజన్ లో ఇది మంచి ప్రభుత్వం " స్వచ్ఛ హి సేవ" కార్యక్రమములలో భాగంగా జరుగుతున్న వార్డ్ సభలలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ పాల్గొన్నారు. ఈ వార్డ్ సభలో కమీషనర్ కె.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన ప్రారంభైన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఈ నెల 26వ తేదీ వరకు జరుగుతున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం గురించి సచివాలయ సిబ్బందికి తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అందరు తమ పరిధి లో గల ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మంచి పనులను వారికీ వివరించి పంప్లెట్స్ ని వారికీ ఇచ్చి ప్రభుత్వం వారు ఇచ్చిన స్టికర్ ని వారి ఇంటి గోడ మీద వారి యొక్క అనుమతితో అంటించవలసిందిగా తెలిపారు. అలానే స్వచ్ఛ హి సేవ కార్యక్రమం గురించి మాట్లాడుతూ, ప్రజలకు స్వచ్ఛత ఆవశ్యకతను వివరించాలి అని తెలిపారు. అలానే ప్రజలు ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే దుష్ప్రయోజనాలను వివరించి, వాటిని వాడి పడేయటం వాళ్ళ అవి కాలువలకు ఆడు పడి మురుగు నీరు కాలువ వెలుపలి ప్రవహించి అపరిశుభ్ర వాతావరణం ని కలిగిస్తాయి అని ప్రజలకు వివరించాలి అని తెలిపారు. అలానే 10 డివిజన్ లో ఎక్కడ ఐన ప్రజలు పారిశుద్ధం గురించి కంప్లైంట్ చేపినయెడల, త్వరిత గతిన దానిని పరిష్కరించేవిదంగా తగు చర్యలు తీసుకోవాలి అని సచివాలయ సానిటరీ సెక్రటరీ, సానిటరీ ఇన్స్పెక్టర్ కి ఆదేశాలు ఇచ్చారు. ఆ తరువాత కమీషనర్ 10 వ డివిజన్ కార్పొరేటర్ , తెలుగుదేశం పార్టీ డివిజన్ ప్రెసిడెంట్, ఇతర నాయకలు , సచివాలయ సిబ్బంది తో కలిసి ప్రజల ఇంటి వద్దకు వెళ్లి ఇది మంచి ప్రభుత్వం లో భాగంగా ప్రభుత్వం చేసిన మంచిపనులు గురించి వివరించి వారికి పాంప్లెట్స్ అందించి వారి యొక్క అనుమతితో వారి ఇంతో గోడ పైన ఇది మంచి ప్రభుత్వం స్టికర్ ని అతికించారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ కార్పొరేటర్ నరసయ్య , 10వ డివిజన్ తెలుగు దేశం పార్టీ డివిజన్ అధ్యక్షులు వీరగంధం శ్రీను, తెలుగు దేశం పార్టీ ఇతర నాయకులు, కొప్పోలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎం నేత సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషిచేద్దాం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 22)
మండల కేంద్రమైన ఉలవపాడు అంబేద్కర్ నగర్ బోర్డు స్కూల్ నందు ఆదివారం సిపిఎం ఉలవపాడు శాఖ కార్యదర్శి ఏలూరి నాగార్జున అధ్యక్షతన సమావేశం జరిగింది. ఇటీవల న్యూమోనియా వ్యాధితో మరణించిన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి కి సమావేశం సంతాపం తెలిపి జోహార్లు అర్పించింది. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి జి.విబి కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో మతోన్మాదులు,కార్పొరేట్లు కలిసి పాలన చేస్తూ భారతదేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్లకు అప్పజెప్పినారని విమర్శించారు.వ్యవసాయ రంగాన్ని దివాళా దీయించి రైతాంగాన్ని కూలీలుగా మారుస్తున్నారని పేర్కొన్నారు.

యజమానులు కోసం కార్మిక చట్టాలన్నీ సవరించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే విధానాలను అనుసరిస్తున్నారనివిమర్శించారు. వ్యవసాయ కూలీలకు ఎంతో ఆసరాగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. కూలీలకు కనీస వేతనాలను లేకుండా చేస్తుందనిఅన్నారు.భారత రాజ్యాంగాన్నిపక్కనపెట్టి మనువాదాన్ని అమలు చేస్తూ, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ సమస్యల పైన ప్రజలను ప్రశ్నించకుండా ఉండేందుకు ప్రజల మధ్య మత వైష మ్యాలను రెచ్చగొడుతుంది అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా, లౌకిక వాదం కోసం సీతారామ్ ఏచూరి కృషి చేశారని, ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని జీవీబీ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం ఉలవపాడు మండల నాయకులు ఎస్. డి. జహీర్,చీమటా. శ్రీను వాసులు,చేవూరు వెంకటేశ్వర్లు, పొట్లూరు లక్ష్మయ్య, రాపూరి మీరయ్య,సిఐటియు మండల నాయకురాలు సి.హెచ్. ఇందిరావతి, అంగన్వాడీలు తిరుపతమ్మ,కోటేశ్వరమ్మ, తిరుపతమ్మతదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలకు డాక్టర్ ఉగ్ర ఊపరి

**హార్ట్ స్ట్రోక్ వచ్చిన పేషెంట్లకు అందుబాటులోకి**
**'టెనక్టాప్లేస్ 40ఎంజీ ఇంజక్షన్'**
**కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు**
**వంద రోజుల్లో తన మార్క్ చూపించిన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర**



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 22)
కనిగిరి నియోజకవర్గంలో హార్ట్ స్ట్రోక్ వచ్చి సరైన వైద్య సౌకర్యం లేక అనేకమంది మరణించిన విషయం అందరికీ తెలుసు, ఇటువంటి సంఘటనలు ఏ ఒక్క కుటుంబానికి రాకూడదని లక్ష్యంతో కనిగిరి నియోజకవర్గం ప్రజలు నా కుటుంబ సభ్యులు అని భావించి కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో హార్ట్ స్టోక్ వచ్చిన పేషెంట్లకు 'టెనక్టాప్లేస్ 40ఎంజీ ఇంజక్షన్' ను అందుబాటులోకి తెచ్చారు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి. కనిగిరి అభివృద్ధి కమిటీ, ప్రజా హక్కుల వేదిక ప్రజల తరఫున ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని అభినందించారు. ఈ ఇంజక్షన్ ప్రైవేట్ హాస్పిటల్‌లో రూ. 50,000 వేల పైనే ఉంటుంది, మన కనిగిరి ప్రభుత్వ హాస్పిటల్‌లో ఈ ఇంజక్షన్ ఉచితంగా పేషెంట్లకు వేయబడుతుందన్నారు. ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కృషికి తమ వంతు సహకారం అందించాలని కనిగిరి అభివృద్ధి కమిటీ చైర్మన్ ధూళిపాళ్ల మల్లికార్జునరావు ప్రజలను కోరారు.

## రౌడీ షీటర్లకు సిఐ వార్నింగ్



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 22)
హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీ షటర్లకు సీఐ ఖాజావలి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఖాజావలి మాట్లాడుతూ రౌడీ షీటర్లకు సత్ప్రవర్తనతో మెలగాలని శాంతి భద్రతలకు విగాథం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ఎస్సై కె.మాధవరావు మాట్లాడుతూ రౌడీ షీటర్లపై నిరంతరం పోలీసులు నిఘా కొనసాగుతుందని తోక జాడిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

# ఒంగోలులో ఎస్సీ వర్గీకరణ, క్రిమి లేయర్ వ్యతిరేక బహిరంగ సభ








**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 22)**

సుప్రీం కోర్టు ఏడుగురు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, క్రిమిలేయర్ తీర్పును పున: పరిశీలించాలని, ఈ తీర్పును వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు లో ఇంప్లీడ్ పిటిషన్ వేయాలని మాల మహాసభ అధ్యక్షులు మల్లెల వెంకట రావు డిమాండ్ చేశారు. ఒంగోలు లోని అంబేడ్కర్ ఆడిటోరియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వర్గీకరణ, క్రిమి లేయర్ వ్యతిరేక సభలో ఆయన ప్రసంగించారు. దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు చప్పిడి వెంగల రావు అధ్యక్షతన భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో మల్లెల వెంకట రావు కీలక ఉపన్యాసం చేశారు. రాష్ట్రంలో టిడిపి వైఎస్సార్సీపీ. జన సేన, బీజేపీ, కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల వైఖరిని ఆయన ఖండించారు. రిజర్వేషన్ల కు తూట్లు పొడిచే విధంగా ఉన్న ఈ తీర్పును ఖండించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికార తెలుగుదేశం పార్టీ లోని మాల ఎమ్మెల్యే లు, ఎంపి లు, చంద్రబాబు నాయుడు కు వివరించి ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలను అపి మాలల సత్తా చూపించాలని అని సూచించారు. రిజర్వేషన్ల ను కాపాడుకోవడం కోసం ఆర్టికల్ 35 కు , ఆర్టికల్ 341 కు క్లాజ్ 3 చేర్చి ప్రభుత్వాలు న్యాయస్థానాలు జోక్యం చేసుకోకుండా వుండేలా రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్ లో చేర్చాలి అని డిమాండ్ చేశారు. డిసెంబర్ 14 న గుంటూరు లో నిర్వహించ తలపెట్టిన మాలల రణ గర్జన లో లక్షలాదిగా పాల్గొని మాలల ఐక్యతను చాటి చెప్పాలని ఆయన పిలుపుని ఇచ్చారు. హైదరాబాద్ ఉర్దూ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జి. వి. రత్నాకర్ ప్రసంగిస్తూ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగ ఎంతో చారిత్రక మైనది అని, అంబేడ్కర్ ఇజం బౌద్ధం ద్వారా వచ్చిన ఫిలాసఫీ నీ అందిపుచ్చుకున్న మాలలు 9 రాష్ట్రాల్లో గణనీయమైన సంఖ్యలో వున్నారని, అదే క్రమంలో రాజ్యాంగ లో అంబేడ్కర్ కల్పించిన రిజర్వేషన్ల ను తలగించే కుట్రలో భాగంగానే క్రిమిలేయార్ ను తీసుకు రావడం , వర్గీకరణ తీర్పు తీసుకోవడం జరిగింది, ఈ న్యాయ మూర్తులలో దళితులను కలపడం ఒక కుట్రగా చూడాలన్నారు. వీరిలో త్రివేది వర్గీకరణ రాజ్యాంగానికి వ్యతిరేకించడం ను బుద్దిని చెప్పిన సత్యాన్ని సత్యంగా చూడడమే అనే కోణంలో చూడాలన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైన అంబేడ్కర్ కల్పించిన హక్కులని కాపాడుకోవడంలో మాలలు ప్రాణ త్యాగానికి కూడా సిద్ధ పడాలని పిలుపునిచ్చారు. నాటి నుంచి నేటి వరకు ప్రజా పక్షంలో కోసం ముందుడి మాలల రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నేతలు మాల మహానాడు అధ్యక్షుల దాసరి శివాజీ, జై భీం పీపుల్స్ పార్టీ అంబటి కొండల రాయుడు,. మాల ఉద్యోగుల సంఘం నాయకులు టి అశోక్ , గోపి, దళిత పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్ర, హై జనం పార్టీ నేత చప్పిడి రవి శంకర్, దందెల కృష్ణ, నూకతోటి బాబు రావు, చప్పిడి కోటేశ్వర రావు, మాల మహానాడు అంజయ్య, తదితరులు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది ఈ సభకు హాజరయ్యారు. మీటింగు ప్రారంభమైన కొద్ది సేపటికి వర్షం పడటంతో వెంటనే వేదిక ను అంబేడ్కర్ భవన్ కు మర్చుడమైనది. నెల్లూరు బస్టాండులోని అంబేద్కర్ ఆడిటోరియం ప్రాంగణంకు వచ్చిన వేలాది మంది అంబేత్కర్ భవన్ కు చేరుకొని సభను కొనసాగించారు.

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ చొరవతో దెబ్బతిన్న పైప్ లైన్లకు మరమ్మత్తులు




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్ , సెప్టెంబర్ 22)**

కనిగిరి పట్టణంలోని కంభం రోడ్డులో నీటి పైప్లైన్లు దెబ్బ తినడంతో కొండపై ఏర్పాటుచేసిన నీటి స్టోరేజ్ ట్యాంకుకు నీరు చేరక నీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తయి. నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ చొరవ చూపారు. ఆదివారం దెబ్బతిన్న నీటి పైపులైన్లకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయించారు. స్టోరేజ్ ట్యాంకుకు నీరు చేరే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ... కొండపైన ఉన్న నీటి స్టోరేజీ ట్యాంకుకు పైపులు ఒత్తిడికి గురై పగిలిపోవడం వల్ల నీరు చేరలేదన్నారు. దీంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గ్రహించి , వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని ఉద్దేశంతో యుద్ధప్రాతిపదికన సిబ్బందిచే దెబ్బతిన్న పైప్ లైన్లను మరమ్మతులు చేయించామన్నారు. డీప్ బోర్ల తో పైప్లైన్ల ద్వారా కొండ దగ్గర ఉన్న నీటి స్టోరేజీ ట్యాంకుకు వీటిని నింపి, కుళాయిల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫుద్దీన్ పాల్గొన్నారు.

## ఎస్సైలను కలిసిన జర్నలిస్టులు




**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 22)**

హనుమంతునిపాడు ఎస్ఐ కె మాధవరావు, కనిగిరి ఎస్ఐ శ్రీరామ్‌ను జర్నలిస్టు సోదరులు మర్యాదపూర్వగా కలిసి పూలమాల, శాలువాతో ఎస్ఐలను ఘనంగా సత్కరించారు. మండలంలో శాంతిభద్రతలు పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. పరిరక్షణకు విలేకరులు పోలీసులకు సహకరించాలని వారు సూచించారు.

## డాక్టర్ అంకమ్మరావుకు పడవల లక్ష్మణస్వామి స్ఫూర్తి పురస్కారం ప్రధానం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 22)**



'సహజ సాహితి" సాహిత్య, సాంస్కృతిక సేవాసంస్థ అధ్యక్షులు వడలి రాధాకృష్ణ ఆధ్వర్యంలో లయన్ కాకరపర్తి వెంకటేశ్వర్లు సభా ప్రాంగణంలో ఈ నెల 22వతేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు రోటరీక్లబ్ (మునిసిపల్ ఆఫీసు దగ్గర) సమావేశ మందిరం చీరాల నందు వివిధ సాహితీ, సాంస్కృతిక రంగాలలో విశిష్టసేవలందిస్తున్న ప్రతిభామూర్తుల పురస్కార ప్రదానోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలుకు చెందిన ప్రముఖ సాహితీవేత్త, కవి, ఆంధ్రోపన్యాసకులు, కళామిత్రమండలి ( తెలుగు లోగిలి) జాతీయ సంస్థ మరియు ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్యల అధ్యక్షులయిన డాక్టర్ నూనె అంకమ్మరావుకు "శ్రీ పడవల లక్ష్మణస్వామి స్మారక స్ఫూర్తి పురస్కారం -2024" ను ప్రముఖుల చేతుల మీదుగా ప్రదానం చేశారు. అనంతరం అంకమ్మరావు చేస్తున్న సాహిత్య కృషిని కొనియాడారు. కోడూరి ఏకాంబరేశ్వర బాబు అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథిగా బండారుపల్లి హేమంత్ కుమార్,పోలుదాసు రామకృష్ణ, అంగలకుదిటి నాగవీరభద్రాచారి, చందలూరి బాల వెంకటేశ్వరరావు, గౌరవ అతిథులుగా డాక్టర్ అందెమురళి వరప్రసాదరావు, పీవీఎస్ ప్రసాద్ , వెన్నెలగంటి సీతారామాంజనేయ శర్మ, ఆవుల దయాకర రెడ్డి,జూటూరి సీతారామ శాస్త్రి, వేములపాటి దాశరథి తదితరులు పాల్గొన్నారు.సభా నిర్వాహకులుగా మంత్రి కృష్ణ మోహన్, పవని భానుచంద్ర మూర్తులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాగిశెట్టి సురేష్ బాబు, పాలెం శ్రీనివాసరావు, గాడేపల్లి దివాకర దత్తు, బత్తుల బ్రహ్మారెడ్డి, మిడసల మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

## డయాబెటిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

### సదస్సుకు హాజరైన వివిధ డాక్టర్లు నూతన విధానం ద్వారా అవగాహన కల్పించిన సీనియర్ డాక్టర్లు





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 22)**

నెల్లూరు పట్టణంలోని డయాబెటిస్ అవగాహన సదస్సు అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం గ్రాండ్ మినర్వల్ హోటల్ నందు ఈ సమావేశమును ఆంధ్రప్రదేశ్ డయాబెటిస్ ఫెడరేషన్ వారు నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాలకు చెందిన డాక్టర్లు హాజరయ్యారు. జరగబోయే రోజుల్లో నూతన టెక్నాలజీ ప్రకారం డయాబెటిస్ పేషెంట్లకు ఏ విధంగా ఉపయోగపడ తోము అనే అంశాలపై వచ్చినటువంటి డాక్టర్లకి అవగాహన కల్పించారు. గత 33 సంవత్సరాల నుంచి ఈ సదస్సు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ప్రతి ఏటా ఓ జిల్లాను ఎన్నుకొని ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం నెల్లూరులో నిర్వహించిన ఈ సదస్సుకు వివిధ జిల్లాల నుంచి డాక్టర్లు హాజరు కావడం హర్షనీయమని వారి పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ కంద సాయి, డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి తదితర సీనియర్ డాక్టర్లు పాల్గొని రాబోయే రోజుల్లో డయాబెటిస్తో వచ్చే ఇబ్బందులను పేషెంట్లకు ఏ విధంగా సేవలు ఉపయో గించాల్లో వాటిపై అవగాహన కల్పించారు.

## అన్న క్యాంటీన్ కు విరాళం అందించిన గిద్దలూరు పట్టణ సిమెంట్ & ఐరన్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 22)**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ని గిద్దలూరు సిమెంట్ అండ్ ఐరన్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి గిద్దలూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ నిర్వహణకు రూ. 15,000లను చెక్కు ద్వారా ఎమ్మెల్యేకి అందచేశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిమెంట్ & ఐరన్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు నారాపురం సుబ్బయ్య, వాడకట్టు రామాంజనేయులు, నంది శ్రీను, సూరె మహేష్, అరవింద్, ఆనంద్, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం యువతకు ఉపాధి తమ ప్రభుత్వం లక్ష్యం

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 22)**

సంక్షేమం యువతకు ఉపాధి కల్పనే తమ ప్రభుత్వ లక్ష్యమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం మాచర్ల మండల పరిధిలోని జమ్మలమడక గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అమలు చేసిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. సామాజిక పెన్షన్లను రూ.75, రూ.1000, రూ. 2000, రూ.4,000లకు పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని రివర్స్ టెండరింగ్ పేరుతో అన్ని రంగాలలో తిరుగమనంలో పయనించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణరంగంపై ఆధారపడి జీవించే లక్షలాదిమంది రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు తమ ప్రభుత్వం ఇసుకపై నూతన పాలసీ రూపొందించి భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవించే బడుగుల జీవితాలలో వెలుగులు నింపిందని అన్నారు రాబోవు దీపావళి నుండి ఎన్నికలలో ఇచ్చిన హామీలను భాగంగా ఉచిత సిలిండర్ పథకాన్ని అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా ఆర్థిక వ్యవస్థ పై భారం ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో ఎక్కడా రాజీ పడబోమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నేరెళ్ల వీరస్వామి సాతులూరి కుమార్ గుండాల శ్రీనివాసరావు వజ్రం నాయక్ గుత్తికొండ సత్యనారాయణ రెడ్డి కూరాకుల కోటేశ్వరరావు అధికారులు ఎండీవో సరోజినీ దేవి, బీఎల్‌డీవో గబ్రు నాయక్ ఏఈపీఆర్ సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్‌ఈ నాయక్, ఈవోపీఆర్‌డీ కోటేశ్వరరావు , ఎంఈవో సురేష్, ఏపీవో నాగ శ్రీను, డీటీ శ్రీనివాసరావు, వెలుగు దాసు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పుట్టినరోజు వేడుకలు







**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, సెప్టెంబర్ 22)**

హైద్రాబాద్‌లోని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.యన్ విజయ్ కుమార్ నివాసంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన పి .యస్.ఆర్ ,ఎమ్మెల్యే చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు మద్దిపాడు మాజీ మండల తెలుగు యువత అధ్యక్షులు, పోతినేని శ్రీనివాసరావు, నల్లూరి శ్రీనివాసరావు, మద్దిపాడు మండల నాయకులు. ఈ కార్యక్రమంలో గడ్డం రవి, మొనపాటి రామకృష్ణ, ముప్పారవి, బేతనమూడి రాము, మందపల్లి శ్రీనివాసరావు, విజయ్ రాజు,శివ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## శివరాయునిపేట గ్రామంలో దామచర్ల ఆంజనేయులు వర్ధంతి




**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, సెప్టెంబర్ 22)**

కాకర్ల సర్పంచ్ మేళం శివ నారాయణ ఆధ్వర్యంలో చివరయూనిపేట గ్రామంలో దామాచర్ల ఆంజనేయులుకి ఘన నివాళిలు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మేళం శివ నారాయణ మాట్లాడుతూ అప్పట్లో 1997 సంవత్సరంలో వేమిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి మా నాన్న మేళం నర్సయ్య ఇద్దరు శివరాయునిపేట ఎస్సీ కాలనీలో వున్నటువంటి పూరీ గుడిసెలను చూపించి పక్క ఇళ్ళ నిర్మించాలని కోరినప్పుడు అప్పటి మంత్రి దామచర్ల ఆంజనేయులు మా ఊరి లో వున్న పరిస్థితులని చూసి నేను దిగిపోయే వరకు ఎస్సీ కాలనీలో ఒక్క పూరీ గుడిస కూడా కనిపించ కుండా అందరికీ పక్క ఇళ్ళులు కాలనీలు కట్టించిన వ్యక్తి మహానుభావుడు దామచర్ల ఆంజనేయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకర్ల సర్పంచ్ మేళం శివ నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు వెమిరెడ్డి రావణారెడ్డి, గ్రామ నాయకులు వేమిరెడ్డీ రామిరెడ్డి, గంగిశెట్టి శ్రీనివాసులు, చెరుకూరి బ్రహ్మయ్య, దాసరి బంగారయ్య, అంబటి వేమయ్య, నలగట్ల కాశియ్య, మేళం బాల బ్రహ్మయ్య, వర్డ్ నెంబర్ బత్తుల వెంకటేశ్వర్లు, బత్తుల రమణయ్య, బండారు సురేష్, బత్తుల బ్రహ్మయ్య, బండారు వెంకటయ్య, బత్తుల వెంకయ్య, వేముల సుబ్బయ్య, మందల శ్రీనివాసులు, మేళం ఏకశి, బత్తుల చిన్న యెగయ్య, మొయిడి భాస్కర్, తదితరులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేవరపాలెంలో ఇది మంచి ప్రభుత్వం




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 22)**

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నేడు దేవరపాలెం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వివరించారు. వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రజలకు వివరిస్తుంటే ప్రజల నుంచి అనుహ్యామైన స్పందన లభిస్తుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. పేదోళ్ల ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్‌ను తిరిగి ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిదని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. 3000 రూపాయల పెన్షన్ ను 4000 రూపాయలు చేసి ఒకటో తేదీ ఇంటింటికి వచ్చి పెన్షన్ ను అందిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వివరించారు. విజయవాడను వరదలు ముంచెత్తిన, 74 ఏళ్ళ వయస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కష్టపడిన తీరును ప్రపంచం అంతటా కూడా ప్రశంసించిందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి,క్లస్టర్ ఇన్‌చార్జి జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం మాజీ ఛైర్మెన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, టీడీపీ నాయకులు నారాయణరెడ్డి, పద్మాకర్‌రెడ్డి, తాటిపర్తి బాబు, ముత్యంశెట్టి శీనయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 22)**

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని దేవరపాలెం గ్రామంలో శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. మంత్రి నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో చేపట్టేందుకు ముఖ్య ఉద్దేశం అనేక మందికి అనేక రకాల జబ్బులు ప్రాథమిక దశలో గుర్తిస్తే ఆ వ్యాధులకు వ్యాధి నివారణ ఉంటుంది. వైద్యం చేయించుకుంటే ఆ వ్యాధి నయం అవుతుంది. కానీ అనేక మందికి ఆ జబ్బు ముదిరి, చివరి దశ వరకు తెలియక, చివరి దశలో వైద్యం అందక మరణించే పరిస్థితి. ఈ పరిస్థితిని అధిగమించేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వాడవాడలా నిర్వహించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల కేంద్రం ఏర్పాటుచేసి, మెరుగైన వైద్యం అందిస్తాం. ప్రాథమిక దశలో వ్యాధిని గుర్తించినట్లయితే ఆరోగ్యశ్రీ పరిధిలో ఉంటే వైద్యం చేయించడం, లేని పక్షాన డాక్టర్ల, స్నేహితుల, దాతల సహకారంతో వైద్యం చేయిస్తానని స్థానిక శాసనసభ్యునిగా మాట ఇస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమంలో బి.పి., షుగర్ చెకప్ ల నుండి గుండె జబ్బుల, కాన్సర్ పరీక్షల వరకు అన్ని విధాల పరీక్షలు మీ ప్రాంతంలోనే నిర్వహించి, వ్యాధి నిర్ధారించి, అవసరమైన చికిత్స చేయిస్తామని ఎమ్మెల్యే కోటంరెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రారంభమైన నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమం రాష్ట్రమంతటా స్వచ్ఛంద సేవా సంఘాలు, రాజకీయ నాయకత్వాలు, కులాలకు మతాలకు అతీతంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య నిర్ధారణ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆశిస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెఇలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్లకు, సిబ్బందికి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమ కన్వీనర్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి అందరితో సమన్వయం చేసుకొని, అన్ని ఏర్పాట్లను చేసినందుకు నా అభినందనలు అన్నారు. ఈ కార్యక్రమానికి కావలసిన మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేసిన శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం మాజీ ఛైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, స్థానిక నాయకులకు నా అభినందనలు తెలుపుతున్నట్లు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

## పర్యావరణం కోసం జీవనశైలి (లైఫ్)పై అవగాహన

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 22)**

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం పురపాలక శాఖ, అటవిశాఖ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పర్యావరణం కోసం జీవనశైలి (లైఫ్ ) అంశాలపై ప్రజలకు అవగాహన ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ సెంటర్ నందు శక్తిని, నీటిని పరిరక్షించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడకూడదని, వ్యర్థాలను తగ్గించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అడాప్ట్ చేసుకోండం ఇ-వ్యర్థాలను తగ్గించండం పై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కనిగిరి పురపాలక సంఘం ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ లైఫ్ అంటే 'పర్యావరణానికి జీవనశైలి' అని నేడు మనమందరం ఏకతాటిపైకి వచ్చి పర్యావరణం కోసం జీవనశైలిని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందిని అన్నారు. పర్యావరణ నాణ్యత కోసం రోజువారీ జీవితంలో చెత్త ఉత్పత్తి తగ్గించుకావాలని కోరారు. అనంతరం లైఫ్ కోసం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, హెల్త్ ఇన్స్పెక్టర్,శానిటరీ సెక్రెటరీల ఆధ్వర్యంలో మురుగు నీటి కాలువలలో పూడిక తీసి శుభ్రపరచడం జరిగింది. కార్యక్రమంలో కనిగిరి ఫారెస్ట్ ఆఫీసర్ ఎస్. నరసింహం,పెద్ద ఇర్లపాడు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎమ్. సునీల్ కుమార్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ ఎమ్ రమేష్ బాబు, శానిటరీ కార్యదర్శులు, పురపాలక సంఘం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## విలువలతో కూడిన రాజకీయాలు చేసిన గొప్ప వ్యక్తి

మాజీ మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు
ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 22)**

విలువలతో కూడిన రాజకీయాలు చేసిన వ్యక్తి మాజీ మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కొనియాడారు, కీర్తిశేషులు దామచర్ల ఆంజనేయులు 17వ వర్ధంతిని పురస్కరించుకొని ఒంగోలు నగరంలోని బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద గల ఆయన విగ్రహానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల ఎంపీ మాగుంట పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుంచి నడక ద్వారా అద్దంకి బస్టాండ్‌లోని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్.టి.రామారావు విగ్రహానికి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి వారు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్లు, నగర పార్టీ అధ్యక్షులు కోటారి నాగేశ్వరరావు, బండారు మదన్, ఎద్దు శశికాంత్ భూషణ్, గోగినేని రామారావు, ఆర్ల వెంకటరత్నం, కుసుమ కుమారి, రావుల పద్మజ, తమ్మిశెట్టి రమాదేవి, మేరీ రత్నకుమారి, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు, దామచర్ల అభిమానులు పాల్గొన్నారు.

# సమాజ సేవే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యం

## సంస్థ జిల్లా కన్వీనర్ గుంటక వనజాక్షి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 22)

సమాజ సేవే లక్ష్యంగా మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ కృషి చేస్తుందని ఆ సంస్థ జిల్లా కన్వీనర్ గుంటక వనజాక్షి అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం ఆదివారం స్థానిక శుభం కళ్యాణ మండపంలో పట్టణ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గుంటక వనజాక్షి మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ లో రాష్ట్రంలో ఇప్పటివరకు 70,000 మంది పైగా సభ్యులు ఉన్నారని అన్నారు. మానవ సేవే మాధవ సేవగా భావిస్తూ మహోన్నతమైన లక్ష్యంతో రామచంద్ర రెడ్డి స్థాపించిన మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ నేడు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించిందని ఆమె అన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూనే మరోవైపు సమాజానికి స్ఫూర్తి కలిగించే విధంగా వినూత్న కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతిభవంతులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు విద్యార్థులకు నైతిక విలువలు వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్ బోధన తోపాటు పేదలకు ఉచిత వైద్య శిబిరాలు అందించడం జరుగుతుందని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ ను అరికట్టేందుకు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమ వంతు ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని అన్నారు. మార్కాపురం పట్టణంలో కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా ఉచిత మార్చురీ ఫ్రీజర్లు, ఉచిత శాంతి రథాలు అందిస్తున్నామని అన్నారు. అలాగే నిరుపేదలైన మహిళలకు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు వారికి ఉచితంగా కుట్టు మిషన్లను అందించడం జరిగిందని ఆమె అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేపడుతున్న వివిధ కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్న దాతలకు ఈ సందర్భంగా గుంటక వనజాక్షి ధన్యవాదాలు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతన కమిటీ మరింత సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి గుంటక చెన్నారెడ్డి, ఉపాధ్యక్షులు అర్ కె జి. నరసింహం తదితరులు పాల్గొన్నారు.

**మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కమిటీ ఎన్నిక**

అధ్యక్షులుగా వెలిశెట్టి చలమయ్య,ఉపాధ్యక్షులుగా, సీహెచ్ సుబ్బారావు, సెక్రటరీగా గుంటక చెన్నారెడ్డి, సహాయ కార్యదర్శిగా రావిక్రింది కిరణ్, అవేర్ నెస్ సెక్రటరి గా కొణిజేటి రమేష్, విద్యా కార్యదర్శిగా నారాయణం లావణ్య,హెల్త్ మెడికల్ సెక్రటరీగా కంచర్ల చెన్న కృష్ణ గౌడ్, ఏమరెన్సీ సర్వీసెస్ సెక్రటరీగా నటుకుల వెంకట కృష్ణ,కోశాధికారిగా గంగిశెట్టి కిరణ్ లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పలువురు అభినందించారు.

# ధన్యజీవి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు

### 17వ వర్ధంతి సభలో

### జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 22)



తుది శ్వాస వరకు తెలుగుదేశం పార్టీలో కొనసాగి పేదల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నేత స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు అని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం ఆయన సేవలను కొనియాడారు. స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు 17 వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో జరిగింది. మొదటగా దామచర్ల విగ్రహానికి శాసనాల పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో శాసనాల మాట్లాడుతూ ఆంజనేయులు గారితోనూ, వారి కుటుంబ సభ్యులతో నాకు సుదీర్ఘంగా కాలంగా వ్యక్తిగతంగా సాన్నిహిత్యం ఉందని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులుగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా జిల్లా ప్రజలకు దామచర్ల చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఏ ఒక్క అవినీతి ఆరోపణలు లేకుండా సుదీర్ఘంగా రాజకీయాల్లో మచ్చ లేని వ్యక్తిగా ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న గొప్ప నేత, ధన్య జీవి దామచచర్ల ఆంజనేయులు అని శాసనాల అన్నారు. తాత బాటలో పయనిస్తున్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వుండడం హర్షణీయమని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం అన్నారు.

# టీడీపీ కార్యాలయంలో దామచర్ల ఆంజనేయులు వర్ధంతి వేడుకలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 22)

ఒంగోలులోని గుంటూరు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్, దామచర్ల విగ్రహాలకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, లావు కృష్ణదేవరాయలు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, నగర మేయర్ గంగాడ సుజాత పూలమాలల వేసి నివాళులర్పించారు, అనంతరం అతిథులు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రజలకు సేవలు అందించిన వ్యక్తి దామచర్ల ఆంజనేయులు అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి దామచర్ల ఆంజనేయులు చేసిన కృషి మరువలేనిదని ఈ సందర్భంగా గుర్తు చేశారు, నేడు ఆయన వర్ధంతిని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని కొనిఆడారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఓటమిపాలైన నేతలందరూ ప్రత్యామ్నాయం లేక జనసేన పార్టీలోకి వెళుతున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు సుబ్రహ్మణ్యం, బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, నగర కన్వీనర్ యోగయ్య యాదవ్, టిడిపి నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, బండారు మదన్, గోగినేని రామారావు, ముత్తన్న శ్రీనివాసరావు, ఎద్దు శశికాంత్ భూషణ్, ఆర్ల వెంకటరత్నం, రావుల పద్మజ, కుసుమ కుమారి, బీరంఅరుణరెడ్డి,పెద్ది శెట్టి వరలక్ష్మి, గుంజి విజయలక్ష్మి, ప్రభావతి, బోను దుర్గ, నిడమనూరి పావని, మేరీ రత్నకుమారి,నాలం నరసమ్మ, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, జనసేన పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన 17వ డివిజన్ నాయకులు







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 22)

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సమక్షంలో 17వ డివిజన్ గుండ్లపాలెం వైసీపీ నాయకులు మేడగిరి రమేష్, ఇసనక రామసుబ్బారెడ్డి, మల్లిపెద్ది సుధాకర్, తాతా రఘు, నాసిన చందు, తుళ్లూరు శివ, సీనయ్య, రవి, లోకేష్, మల్లిపెద్ది శ్రీనివాసులు, తుళ్లూరు వినీత్, వెంకటేశ్వర్లు, ఈశ్వర్, మల్లి, వాసు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నా దృష్టిలో కార్యకర్త బాగుంటే ఆ నాయకుడు బాగుంటాడని, ఆ పార్టీ బాగుంటుందని మనసా వాచా నమ్ముతానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. కష్టకాలంలో ఎవరైతే తెలుగుదేశం పార్టీకి పనిచేశారో వారి ఆకాంక్షలకు, గౌరవం తగ్గకుండా చూసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టం చేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నా మాట నమ్మి ఈ రోజు తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ నాయకుల, కార్యకర్తలను గౌరవంగా చూసుకునే బాధ్యత నాది అని ఎమ్మెల్యే కోటంరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పంత్రంగి అజయ్, ఉయ్యాల రవీంద్ర, గుంజి శ్రీనివాసులు, ఉప్పల వెంకటేశ్వర్లు, చెంచురామయ్య, సుబ్రహ్మణ్యం, మస్తాన్, బాబు, నరసింహా, చక్రి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మత కల్లోలాలను సృష్టించడమే బాబు ప్రయత్నం

### దేవుడి ప్రసాదం పై రాజకీయాలు చేయడం మంచిది కాదు

### అబద్దాలకు రెక్కలు కడుతూ 100 రోజుల పాలన మొత్తం మోసమే



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, సెప్టెంబర్ 22)

శ్రీవారి లడ్డు ప్రసాదం పై చంద్రబాబు చేసిన ఆరోపణలు అత్యంత దుర్మార్గం, రాజకీయ లబ్ధి కోసం,రాజకీయ స్వార్థం కోసం భగవంతుని వాడుకుంటున్నారని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. ఆదివారం యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ శ్రీవారి లడ్డు వివాదంపై ఎక్స్‌లో స్పందించారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో మత కల్లోలాలను సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. దీనికి పవన్ కళ్యాణ్ ఆజ్యం పోస్తున్నారా అని ఎమ్మెల్యే చంద్రశేఖర్ మండిపడ్డారు. ప్రశాంతమైన రాష్ట్రాన్ని వల్లకాడు చేయాలనుకుంటున్నారా అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై సక్ష తీర్చుకోవడానికి చంద్రబాబు ఈ ఆరోపణలు చేస్తున్నారని ఆక్షేపించారు. రాష్ట్రంలో టిడిపి ఓటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఎక్కడ ఏం జరిగినా దానికి గత ప్రభుత్వం వైఎస్ జగన్ కారణమంటూ నిందలు వేయటం సిగ్గుచేటని మండిపడ్డారు. చట్టాలలో లొసుగులు ఆసరాగా చేసుకొని చట్టానికి అతీతంగా ప్రవర్తించినట్లు దేవుడితో అలాంటి రాజకీయాలు చేస్తే కచ్చితంగా ఫలితం అనుభవిస్తారని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల పాలనలో ఏం చేసామో చెప్పలేక గత ప్రభుత్వంపై బురద చల్లడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సూపర్ పిక్ హామీల అమలు సంగతి ఏంటి.. కనీసం గతంలో అమలైన అమ్మ బడి, రైతు బంధు స్కిమ్స్ అయిన ఇవ్వాలి కదా అని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీని అడ్డుపెట్టుకొని వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. అందుకు చంద్రబాబు ప్రతిఫలం అనుభవించక తప్పదని హెచ్చరించారు.

# పొదిలి పట్టణంలో ఇది మంచి ప్రభుత్వం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 22)

పొదిలి పట్టణంలోని 2వ సచివాలయం నందు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొదిలి మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మండల అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముస్లిం మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 100 రోజుల పరిపాలనలో ప్రజలకు అందించిన ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పథకాలను అందరికీ తెలియజేయాలన్నారు. సచివాలయ సిబ్బంది అందరూ ఇంటింటికి తిరిగి ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొదిలి సచివాలయం డీఏ లింగయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి, విఆర్ఓ యాకోబు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్‌భాష, ముక్కెర కిరణ్, దారా రమేష్, టి పి డబ్ల్యు పొదిలి జనరల్ సెక్రెటరీ ముల్లా రబ్బాని, యాసీన్, నాగేశ్వరరావు (ఠాగూర్), ఖయ్యూం, మహమ్మద్ భాష, పాడా, మైనార్టీ నాయకులు షేక్ మౌలాలి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వీధులు శుభ్రం

## ఫిర్యాదుపై స్పందించిన ఉలవపాడు పంచాయతీ సెక్రటరీ బి విజయమ్మ





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 22)

మండల కేంద్రమైన ఉలవపాడు కృష్ణానగర్ ఆర్యవైశ్య కల్యాణ మండపం వీధిలో చెత్తాచెదారం పేరుకుపోయి ఇటీవల కురిసిన వర్షాలకు ఆ చెత్త చెదారం కుళ్ళి దుర్గంధం వెదజల్లడం వలన వీధుల్లో పాములు సంచరిస్తున్నాయని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుకు స్పందిస్తూ ఉలవపాడు పంచాయతీ సెక్రెటరీ బి విజయమ్మ ఆదివారం సిబ్బందికి సెలవైనా ఎట్టకేలకు ఉన్న సిబ్బందితో వీధులను శుభ్రం చేయించి శానిటేజ్ చేయించారు. అందుకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com